సందేశం టైమ్స్
జాతీయ తెలుగు దిన పత్రిక
సందేశం టైమ్స్ జాతీయ తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి జిల్లాల నియోజకవర్గాల ఇన్చార్జిలు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను ఆసక్తి గలవారు సంప్రదించండి.
శెట్టి వెంకటేష్ గౌడ్ సీఈవో
సెల్ నెంబర్ : 9052045 435,9542522611.


జాతీయ తెలుగు దినపత్రిక RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు




సోమవారం 06 ఏప్రిల్ 2026 | పేజీలు : 04 | వెల - రూ 2/- | సంపుటి : 01 సంచిక : 308 | ప్రచురణ : తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : శెట్టి వెంకటేష్



## జూబ్లీ హిల్స్‌లో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా సామాజిక న్యాయ సాధనకు ఆయన ఆశయాలే మార్గదర్శకం: సీఎం రేవంత్ రెడ్డి

సందేశం టైమ్స్, హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రతినిధి: జూబ్లీహిల్స్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తన నివాసంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ దేశ నిర్మాణంలో జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించిన మహానుభావుడని, ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన నాయకుడని కొనియాడారు. కుల వివక్ష, అంటరానితనం నిర్మూలనకు ఆయన చేసిన పోరాటం సమాజానికి దిశానిర్దేశం చేసిందని పేర్కొంటూ, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గం నేటికీ ప్రస్తుతానికి అన్వయించుకుంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే లక్ష్యంతో పేద, బలహీన వర్గాల సంక్షేమానికి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని సీఎం వివరించారు. విద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లో దళితులకు మరింత అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, సమగ్ర అభివృద్ధి సాధించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమాజంలో సమానత్వ భావన పెంపొందించేందుకు కృషి చేయాలని సీఎం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో హైకోర్టు జోన్-II భవనాలకు శంకుస్థాపన – జ్యుడీషియల్ సిటీ నిర్మాణానికి శ్రీకారం



సందేశం టైమ్స్, రంగారెడ్డి, ఏప్రిల్ 6, ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్-II నూతన భవన నిర్మాణ పనులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ ఎస్. వెంకటనారాయణ భట్టి, జస్టిస్ అలోక్ ఆరాధే పాల్గొన్నారు. అలాగే తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ పి. సామ్ కోషి, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుభాష్ రెడ్డి, హైకోర్టు న్యాయమూర్తులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ బి. శివధర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. వంద ఎకరాల్లో అభివృద్ధి చేయనున్న జ్యుడీషియల్ సిటీలో భాగంగా ఈ నిర్మాణాలకు భూమిపూజ నిర్వహించడంతో పాటు ఆధునిక సౌకర్యాలతో కూడిన భవన నమూనాలను ప్రదర్శించిన ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయమూర్తులు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ఈ జ్యుడీషియల్ సిటీ కీలకంగా మారుతుందని, ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించేందుకు ఆధునిక మౌలిక వసతులు అవసరమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణను న్యాయ పరిపాలనలో ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ జ్యుడీషియల్ సిటీ నిర్మాణంతో న్యాయ సేవలు మరింత సమర్థవంతంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు.





## హైకోర్టు జోన్-2 శంకుస్థాపనలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం ముఖ్యాంశాలు

సందేశం టైమ్స్, హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రతినిధి: రాష్ట్ర హైకోర్టు జోన్-2 శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు తెలంగాణ చరిత్రలో ప్రత్యేకమైన రోజుగా నిలిచిపోతుందని అన్నారు. భారతదేశంలోని అగ్రశ్రేణి న్యాయ మేధావులతో కలిసి ఉండటం తనకు గౌరవంగా ఉందని పేర్కొన్నారు. దేవాలయం, మసీదు, చర్చి లేదా గురుద్వారా నిర్మాణం ఎంత గొప్పదో, న్యాయం కోసం ఒక కోర్టు సముదాయం నిర్మించడం అన్ని మతాల ప్రజల కోసం పవిత్ర స్థలాన్ని నిర్మించినట్లేనని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు పరస్పర గౌరవంతో పనిచేయాలని, సాధారణ పౌరుడికి కోర్టు చివరి ఆశ్రయమని చెప్పారు. తెలంగాణ కోసం కొత్త హైకోర్టు నిర్మాణాన్ని ప్రారంభించడం తమ ప్రభుత్వానికి జీవితంలో ఒకసారి వచ్చే అవకాశమని తెలిపారు. గతంలో చేపట్టవచ్చిన ఈ ప్రాజెక్టు తమ ప్రభుత్వానికి దక్కడం అదృష్టమని పేర్కొన్నారు. ఈ హైకోర్టు సముదాయం సమాజానికి, ప్రజాస్వామ్యానికి ప్రతీకగా మారుతుందని, పేదలు, బలహీనులు న్యాయం కోసం వచ్చే వేదికగా నిలుస్తుందని అన్నారు. రాబోయే వందేళ్ల పాటు అణగారిన వర్గాలకు ఇది న్యాయ ఆశ్రయంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ నిర్మాణం కేవలం భవనం కాదు, ప్రజాస్వామ్య విలువలకు ప్రతిబింబమని చెప్పారు. న్యాయవ్యవస్థకు అత్యున్నత గౌరవం ఇస్తున్నామని, అత్యుత్తమ మౌలిక సదుపాయాలు కల్పించడం కార్యనిర్వాహక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. రాజేంద్రనగర్‌లో 100 ఎకరాలకు పైగా భూమి కేటాయించి, జోన్-1లో పనులు వేగంగా జరుగుతున్నాయని, ఈ రోజు జోన్-2లో నివాస భవనాలకు శంకుస్థాపన చేస్తున్నామని చెప్పారు. 2027 డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 49 కోర్టులు, నివాస సముదాయాల నిర్మాణం కొనసాగుతోందని తెలిపారు. అన్ని వ్యవస్థలు పరస్పర గౌరవంతో కలిసి పనిచేయాలని, విభేదాలను నివారించాలని పిలుపునిచ్చారు. తీర్పులతో పాటు అభిప్రాయాలకు కూడా గౌరవం ఇస్తామని చెప్పారు. హైదరాబాద్‌కు ఈ రోజు సుదినమని, వచ్చే శతాబ్దానికి ప్రజా జీవితానికి కీలకమైన న్యాయ పునాది వేస్తున్నామని పేర్కొన్నారు. చివరగా 'న్యాయం' అనే స్ఫూర్తితో ఈ రోజును జరుపుకుందామని సీఎం పిలుపునిచ్చారు.

## హైదరాబాద్‌లో యువత క్రీడా అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి స్పీచ్

సందేశం టైమ్స్, గచ్చిబౌలి, ఏప్రిల్ 6, ప్రతినిధి: హైదరాబాద్‌లో గచ్చిబౌలి స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి యువత క్రీడా అభివృద్ధి, ఫుట్ బాల్ చరిత్ర, డబ్బులూ, ఉద్యోగ హామీల గురించి ప్రత్యేక స్పీచ్ నిర్వహించారు. ఆయన పేర్కొన్నారు, 1950-60లలో హైదరాబాద్ "నర్సరీ ఆఫ్ ఇండియన్ ఫుట్ బాల్"గా ప్రసిద్ధి చెందిందని, దేశ స్థాయి క్రీడాకారులు ఈ నగరానికి మౌలికత ఇచ్చారని. 1956 ఒలింపిక్స్ ఫుట్ బాల్ జట్టులో ఏడుగురు క్రీడాకారులు హైదరాబాద్‌కు చెందినవారని, పోలీస్ ఫుట్ బాల్ టీమ్ కూడా దేశంలో గుర్తింపు పొందిందని ఆయన గుర్తు చేశారు. సీఎం రేవంత్ పేర్కొన్నారు, యువత నెమ్మదిగా క్రీడల నుండి దూరమవుతుండడం సమస్యగా ఉందని, పబ్, డ్రగ్స్ కల్చర్ వైపు వెళ్ళే యువతను క్రీడా మైదానాలకు మళ్లించేందుకు యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు. ఈ యూనివర్సిటీ ప్రైవేట్-పబ్లిక్ భాగస్వామ్యంలో, ప్రముఖ క్రీడాకారులు, పారిశ్రామికవేత్తలు బోర్డు సభ్యులుగా ఉంటారని తెలిపారు. శ్రీ రేవంత్, యువతకు మార్గదర్శనం చేయడానికి మెస్సీతో ఫుట్ బాల్, బాక్సింగ్, క్రికెట్ వంటి క్రీడల్లో అవకాశాలను సృష్టించారంటూ, క్రీడల్లో రాణించే యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు, నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చారు. డీప్తి జురాంజి, నిక్కత్ జరీన్, సిరాజ్ వంటి క్రీడాకారులకు గ్రూప్ 1 ఉద్యోగాలు, నగదు బహుమతులు ప్రకటించబడ్డాయి. పోలీసుల బాధ్యతలో డ్రగ్స్, సైబర్ నేరాలను నియంత్రించడం, దేశ సేవ కోసం అందరం సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీలో కొత్త ఊపిరి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా కొమిరిశెట్టి నర్సింహులు నియామకం



సందేశం టైమ్స్, హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రతినిధి: తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా కొమిరిశెట్టి నర్సింహులు గారిని నియమించడం జరిగింది. రాష్ట్రంలో అత్యధిక పార్టీ జెండాలు ఆవిష్కరించిన జిల్లాగా యాదాద్రి భువనగిరి నిలవడం గర్వకారణం. గ్రామ గ్రామానికి పార్టీ జెండాలు ఎగురవేయడం, కార్యకర్తలను సమీకరించడం, పార్టీని బలోపేతం చేయడంలో ఆయన చేసిన సేవలను పార్టీ రాష్ట్ర నాయకత్వం పరిగణలోకి తీసుకుంది. పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారు కొమిరిశెట్టి నర్సింహులు గారికి నియామక పత్రం అందజేశారు. మల్లన్న గారు మాట్లాడుతూ, ఆయన సేవలు, అంకితభావం పార్టీకి ఎంతో ఉపయోగపడతాయి; జిల్లా స్థాయి నుంచి గ్రామ, వార్డు స్థాయి వరకు పార్టీని మరింత బలంగా ముందుకు తీసుకెళ్లాలని పూర్తి స్వేచ్ఛను ఇచ్చామని పేర్కొన్నారు. కొమిరిశెట్టి నర్సింహులు గారు, నియమకంతో జిల్లా కార్యకలాపాలు వేగంగా పెరుగుతాయని, సభ్యత్వ నమోదు, కమిటీల నిర్మాణం త్వరగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర నాయకత్వం ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపింది, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలంగా, విస్తృతంగా ముందుకు సాగుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం" 89వ ఎపిసోడ్‌కు సిద్ధం కావాలంటూ వ్యవసాయ శాఖ పిలుపు

సందేశం టైమ్స్, హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలోని 1600 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రతి మంగళవారం నిర్వహించే "రైతు నేస్తం" కార్యక్రమం 07-04-2026 మంగళవారం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు 89వ ఎపిసోడ్‌గా నిర్వహించనున్నట్లు వ్యవసాయ శాఖ డైరెక్టర్ తెలిపారు. ఈ ఎపిసోడ్‌లో నానో యూరియా వినియోగం చేసిన రైతులు, ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు తమ అనుభవాలను పంచుకోనుండగా, రాబోయే వానాకాలానికి అనువైన వరి సన్న రకాలపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వరి శాస్త్రవేత్త వివరించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు తమకు సమీపంలోని రైతు వేదికలకు హాజరై ఈ కార్యక్రమాన్ని వీక్షించి అవగాహన పెంచుకోవడంతో పాటు వ్యవసాయం మరియు అనుబంధ రంగాలపై నిపుణుల నుండి సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన, పశుసంవర్ధక, మార్కెటింగ్ శాఖల అధికారులు మరియు శాస్త్రవేత్తలు రాష్ట్ర స్థాయిలో పాల్గొననున్నారని తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ కోరింది.




## చెక్ బౌన్స్ కేసులపై సుప్రీంకోర్టు కీలక స్పష్టీకరణ

సందేశం టైమ్స్, హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రతినిధి శెట్టి వెంకటేష్: చెక్ బౌన్స్ కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు కీలకమైన స్పష్టీకరణను వెలువరించింది. ఒక వ్యక్తి చెక్కుపై తన సంతకం చేసినట్లు అంగీకరిస్తే, అందులోని పేరు, తేదీ లేదా నగదు మొత్తం వంటి ఇతర వివరాలను ఎవరు రాశారనే అంశం కేసు చెల్లుబాటుపై ప్రభావం చూపదని కోర్టు తెలిపింది. సాధారణంగా నిందితులు తాము ఖాళీ చెక్కుపై (బ్లాంక్ చెక్) సంతకం చేసి ఇచ్చామని, మిగిలిన వివరాలను అవతలి వ్యక్తులే నింపారని వాదించడం పరిపాటిగా ఉన్నప్పటికీ, ఈ వాదనను ధర్మాసనం తోసిపుచ్చింది. ఖాళీ చెక్కుపై సంతకం చేసి ఇవ్వడం ద్వారా ఆ చెక్కులో వివరాలు నింపుకునే అధికారాన్ని అవతలి వ్యక్తికి ఇచ్చినట్లే పరిగణించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. అదే సమయంలో, ఈ సూత్రం భారత చట్టంలోని నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం, 1881 (Section 138) పరిధిలో ఇప్పటికే అమలులో ఉన్న న్యాయపరమైన విధానానికి అనుగుణమని, గతంలో కూడా కోర్టులు పలుమార్లు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు పేర్కొంది. కాబట్టి సంతకం నిజమైనదైతే ఆ చెక్కు చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతుందని మరోసారి స్పష్టం చేస్తూ, చెక్కుల జారీ విషయంలో సంతకం చేసిన వ్యక్తి బాధ్యతను న్యాయస్థానం గుర్తుచేసింది. అయితే ఈ అంశంపై ప్రత్యేకంగా తాజా కేసు వివరాలు ప్రకటించబడనందున, ఇది కొత్త తీర్పుకంటే ఇప్పటికే ఉన్న న్యాయ సూత్రంపై ఇచ్చిన స్పష్టీకరణగా భావించవచ్చని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## వాయిలసింగవరం గ్రామంలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు



సందేశం టైమ్స్, అనంతగిరి మండలం వాయిలసింగవరం, ఏప్రిల్ 6, ప్రతినిధి: బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను అనంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ, దేశానికి ఉప ప్రధానమంత్రిగా బాబూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలను కొనియాడుతూ, నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొల్లు సుబ్బారావు, చుండూరు మురళి, గుండ్లపల్లి వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షుడు కంటు వేణు, మేళ్ళచెర్వు జకరయ్య, మేళ్ళచెర్వు వీరబాబు, మేళ్ళచెర్వు యేసు, ఆకారపు కిరణ్, నేరెళ్ళ నాగేశ్వరరావు, బుర్రా వెంకటేశ్వర్లు, మేళ్ళచెర్వు జ్ఞానసుందర్, గ్రామ పంచాయితీ సిబ్బంది విజయ్, సతీష్, నాగరాజు, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ విశ్రాంతి కాదు.. కొత్త ప్రయాణం: బడుగుల సైదులు



సందేశం టైమ్స్, కోదాడ టౌన్, ఏప్రిల్ 6, ప్రతినిధి: కోదాడ డివిజన్ యాదవ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బడుగుల సైదులు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది జీవితంలో సహజమైన ప్రక్రియ మాత్రమే కాకుండా ఒక కొత్త ప్రయాణానికి ఆరంభమని పేర్కొన్నారు. ఇటీవల మార్చి 31, 2026న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరక్కాయల గూడెం, హుజూర్నగర్ మండలం నుండి ఉపాధ్యాయ ఉద్యోగ విరమణ పొందిన హిందీ ఉపాధ్యాయులు బొల్లం వెంకటేశ్వర్లును కోదాడ పట్టణం ఉత్తం పద్మావతి నగర్‌లో యాదవ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా, మెమొంటో, పూలదండలతో సత్కరించారు. ఈ సందర్భంగా బడుగుల సైదులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ విధులను అంకితభావంతో నిర్వర్తిస్తే సమాజంలో గౌరవం, గుర్తింపు లభిస్తుందని తెలిపారు. విద్యార్థులను సత్ప్రవర్తన కలిగిన భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అలాగే రిటైర్డ్ ఉద్యోగులు తమ మిగిలిన జీవితాన్ని కుటుంబంతో పాటు సామాజిక బాధ్యతతో కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదవ ఉద్యోగుల సంఘం బాధ్యులు నక్క శ్రీనివాస్, రాజుల లక్ష్మీనారాయణ, గడ్డం చిరంజీవి, ఎల్లావుల సైదులు, కోదండరామయ్య, గంగయ్యతో పాటు బంధుమిత్రులు, శిష్యులు, ఉత్తం పద్మావతి నగర్ కాలనీవాసులు పాల్గొని బొల్లం వెంకటేశ్వర్ల సేవలను కొనియాడారు.

## బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



సందేశం టైమ్స్, అందోల్ టౌన్, ఏప్రిల్ 6, ప్రతినిధి బి. రమేష్ బాబు: బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా టేక్మాల్ మండలంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేజర్ గ్రామ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, డీసీసీ కార్యదర్శి ఆశీలి విద్యాసాగర్, వార్డ్ సభ్యులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు గుమ్మడి దేవేందర్, లక్ష్మయ్య, ఆదర్శ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల శేషు, శివ తదితరులు ఎంపీడీఓ కార్యాలయం మరియు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, యువకులు, గ్రామస్తులు పాల్గొని జయంతిని విజయవంతం చేశారు.

## బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఇసోజీపేట్‌లో ఘన నివాళులు



సందేశం టైమ్స్, అందోల్ టౌన్, ఏప్రిల్ 6, ప్రతినిధి బి. రమేష్ బాబు: సంగారెడ్డి జిల్లా టేక్మాల్ మండలం ఇసోజీపేట్ గ్రామపంచాయతీలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యల్. విజేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ రవి కుమార్, వార్డ్ సభ్యులు బి. నరేంద్ర, యన్. జనార్ధన్, జె. జనార్ధన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గణపతి, మాజీ ఉపసర్పంచ్ ఎల్లయ్య, గ్రామ పెద్దలు యన్. దశరథ్, సి.హెచ్. శంకర్, జి. మల్లేశం గౌడ్, జి. చిన్న గౌడ్, జి. ఆనంద్ తదితరులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ దళితులు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడని, స్వాతంత్ర సమరయోధుడిగా, రాజకీయ నాయకుడిగా, ఉప ప్రధానమంత్రిగా దేశానికి విశేష సేవలు అందించిన గొప్ప నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతిని విజయవంతం చేశారు.

## బాబూ జగ్జీవన్ రామ్ సేవలు చరిత్రలో చిరస్థాయి: అదనపు కలెక్టర్ సీతారామారావు






సందేశం టైమ్స్, సూర్యాపేట, ఏప్రిల్ 6, ప్రతినిధి: బాబూ జగ్జీవన్ రామ్ సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని జిల్లా అదనపు కలెక్టర్ కె. సీతారామారావు అన్నారు. ఆదివారం ఆయన 119వ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సూర్యాపేట కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించిన జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా బస్టాండ్ కూడలిలో ఏర్పాటు చేసిన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించగా, అనంతరం సభా వేదికపై ఫోటోకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ విద్యాభ్యాసం నుంచే కుల వివక్షను ఎదుర్కొని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు. కార్మిక, వ్యవసాయ, రైల్వే, రక్షణ వంటి కీలక శాఖల్లో కేంద్ర మంత్రిగా పనిచేసి దేశానికి అనేక సేవలు చేశారని, కార్మికుల కోసం పలు చట్టాలు తీసుకువచ్చారని తెలిపారు. ఇండో-పాక్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా దేశాన్ని సమర్థంగా నడిపిన నాయకుడని గుర్తుచేశారు. మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల జయంతి వేడుకల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని, ఆయన బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం విశేష కృషి చేశారని అన్నారు. అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని దాదాపు ఐదు దశాబ్దాలపాటు ప్రజాజీవితంలో సేవలందించిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవ్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వినారెడ్డి, డీఎంహెచ్‌వో పి. వెంకటరమణ, ఎస్సీ సంక్షేమ అధికారి శ్రీలత, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ షఫీఉద్దీన్, తాసిల్దార్ కృష్ణయ్యతో పాటు పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహణ

సందేశం టైమ్స్, సంగారెడ్డి, ఏప్రిల్ 6, ప్రతినిధి: బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు సంగారెడ్డి జిల్లాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, శాసనసభ్యులు చింతా ప్రభాకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు తదితరులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నటరాజ్ థియేటర్ సమీపంలో నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ చిన్నతనం నుంచే కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి నిబద్ధతకు మారుపేరుగా నిలిచారని, సమాన హక్కుల కోసం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. విద్య ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఆయన స్ఫూర్తితో యువత సమాజాభివృద్ధికి కృషి చేయాలని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన నాయకుడని తెలిపారు. జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక న్యాయ సాధకుడిగా ఆయన దేశానికి విశేష సేవలందించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకోగా, సాంస్కృతిక సారథి కళాకారుల పాటలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి అఖిలేష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



## దేశ ప్రజల సంక్షేమం కోసం బాబూ జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి: కలెక్టర్ ప్రతిమా సింగ్

సందేశం టైమ్స్, మెదక్, ఏప్రిల్ 6, మెదక్ నియోజకవర్గం ప్రతినిధి: బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహానేతగా, సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. దళితుల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ఆయన నిబద్ధత, నిజాయితీ, ప్రజాసేవా తపన ప్రతి నాయకుడికి ఆదర్శమని, యువత ఆయన జీవితం నుండి స్ఫూర్తి పొందాలని సూచించారు. దేశ ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలను ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక భూపతి రాజు, అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ డి. సంజీవ్, వైస్ చైర్మన్ జి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దురూ ప్రసాద్, ఎమ్మార్పీఎస్ బాలరాజు, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్లోకి 5 కేజీల గ్యాస్ సిలిండర్లు.. వినియోగదారులకు సౌలభ్యం




సందేశం టైమ్స్, హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రతినిధి: గృహ అవసరాలు, చిన్న కుటుంబాలు మరియు వలస కార్మికుల కోసం 5 కేజీల గ్యాస్ సిలిండర్లు మార్కెట్లోకి వచ్చాయి. ఇప్పటివరకు 14.2 కిలోల గృహ సిలిండర్, 19 కిలోల కమర్షియల్ సిలిండర్ మాత్రమే అందుబాటులో ఉండగా, తాజాగా చిన్న సైజు సిలిండర్లను ప్రవేశపెట్టినట్లు గ్యాస్ కంపెనీలు వెల్లడించాయి. గ్యాస్ సరఫరాలో ఏర్పడిన అంతరాయాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇండేన్, భారత్ గ్యాస్, హెచ్‌పీ గ్యాస్ సంస్థలు ఈ 5 కేజీల సిలిండర్లను అందుబాటులోకి తెచ్చాయి. అద్దె ఇళ్లలో నివసించే విద్యార్థులు, ఉద్యోగులు, వలస కార్మికులకు ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ సిలిండర్ కోసం అడ్రస్ ప్రూఫ్ అవసరం లేకుండా కేవలం గుర్తింపు కార్డు చూపిస్తే సరిపోతుందని, సమీప గ్యాస్ ఏజెన్సీల వద్ద లేదా దుకాణాల్లో వెంటనే పొందవచ్చని తెలిపారు. అలాగే రీఫిల్లింగ్ కూడా సులభంగా అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 'ఛోటు' పేరుతో, భారత్ గ్యాస్ మినీ సిలిండర్‌గా, హెచ్‌పీ గ్యాస్ 'అప్పు' పేరుతో ఈ సేవలను అందిస్తున్నాయి. పెట్రోల్ బంకులు, కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్లు మరియు పంపిణీ కేంద్రాల వద్ద ఈ సిలిండర్లు లభ్యమవుతాయని తెలిపారు. భారత్ గ్యాస్ సేవల కోసం ప్రత్యేక నంబర్‌కు కాల్ చేస్తే ఇంటికే డెలివరీ సదుపాయం కూడా ఉన్నదని, వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఆన్‌సైట్ ఎఫ్‌ఐఆర్‌తో బాధితుల వద్దకే పోలీసులు – సత్వర న్యాయం అందిస్తున్న మహబూబాబాద్ జిల్లా పోలీస్



సందేశం టైమ్స్, మహబూబాబాద్, ఏప్రిల్ 6, ప్రతినిధి: మహబూబాబాద్ జిల్లా పోలీసులు అమలు చేస్తున్న "ఆన్‌సైట్ ఎఫ్‌ఐఆర్" విధానం ద్వారా బాధితులకు వేగవంతమైన న్యాయం అందిస్తూ ప్రజలకు మరింత చేరువవుతున్నారు. పోలీస్ స్టేషన్‌కు రాలేని పరిస్థితుల్లో ఉన్నవారి వద్దకే వెళ్లి ఫిర్యాదులు నమోదు చేయడం ఈ విధానం ప్రత్యేకత కాగా, ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 35 కేసులు నమోదు అయినట్లు జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ తెలిపారు. మహిళలు, చిన్నారులపై నేరాలు, లైంగిక దాడులు, ఎస్సీ/ఎస్టీ అఘాయిత్యాలు, ఆస్తి నేరాలు, వృద్ధులపై దాడులు వంటి కీలక కేసుల్లో ఈ సేవ ఉపయోగకరంగా మారుతోంది. ముఖ్యంగా గ్రామీణ, దూర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఇది ఎంతో ఉపయుక్తమై, సమయం ఆదా కావడంతో పాటు నేరాలపై తక్షణ చర్యలు తీసుకునే అవకాశం కలుగుతోందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు నిర్భయంగా ముందుకు వచ్చి ఈ సేవను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# వట్పల్లిలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు – జెండా ఆవిష్కరణకు పిలుపు



సందేశం టైమ్స్ వట్పల్లి ఏప్రిల్ 6,ప్రతినిధి సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల్ లో సోమవారం ఉదయం 9:00 గంటలకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. పార్టీ బలోపేతానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొంటూ, ప్రతి కార్యకర్త తప్పనిసరిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు.

# తిమ్మక్క చెరువుకు పునర్జీవం – సొంత నిధులతో గుర్రపుడెక్క తొలగించిన నీలం మధు ముదిరాజ్



సందేశం టైమ్స్, పటాన్చెరు, ఏప్రిల్ 6, ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పట్టణ పరిధిలోని తిమ్మక్క చెరువు గుర్రపుడెక్కతో నిండిపోవడంతో మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతినగా, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ సొంత నిధులతో చెరువును శుభ్రం చేయించి పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు. చెరువులో ఆక్సిజన్ తగ్గి చేపలు చనిపోవడం, వలలు వేయడానికి వీలు లేకపోవడంతో మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా స్పందన రాకపోవడంతో నీలం మధును ఆశ్రయించారు. వారి సమస్యను గమనించిన ఆయన గత ఐదు రోజులుగా జేసీబీ యంత్రాలతో గుర్రపుడెక్క తొలగింపు పనులను యుద్ధ ప్రాతిపదికన కొనసాగిస్తున్నారు. దీంతో మత్స్యకారులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్య రెడ్డి తదితరులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి



సందేశం టైమ్స్, సంగారెడ్డి, ఏప్రిల్ 6, ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్వతి కృష్ణ, జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి జే రాజేశ్వర స్వామి, కార్యదర్శులు శ్రీనివాస్, శివకుమార్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ పాటిల్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, మొరార్జీ దేశాయ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఉప ప్రధానమంత్రిగా సేవలందించారని తెలిపారు. 27వ ఏట 1935లో బీహార్ శాసనసభకు ఎమ్మెల్యేగా ఎన్నికై 1986 వరకు ఎమ్మెల్యే, ఎంపీ వంటి పదవుల్లో సుమారు 50 సంవత్సరాలు ప్రజాసేవ చేస్తూ విశేష సేవలందించిన మహానుభావుడని పేర్కొన్నారు. నెహ్రూ కేబినెట్లో అతి చిన్న వయసులో మంత్రి పదవి చేపట్టి తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంకితం చేశారని కొనియాడారు.



# జహీరాబాద్‌లో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా – అణగారిన వర్గాల కోసం ఆయన సేవలు స్ఫూర్తిదాయకం: డా. చంద్రశేఖర్

సందేశం టైమ్స్, జహీరాబాద్, ఏప్రిల్ 6, ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని పస్తపూర్‌లో సమతా వేదిక సంఘం మరియు అరుంధతి సంఘం ఆధ్వర్యంలో భారత తొలి ఉప ప్రధానమంత్రి, స్వతంత్ర సమరయోధుడు డా. బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించగా, మాజీ మంత్రివర్యులు, జహీరాబాద్ ఇంచార్జ్ డా. ఏ. చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబూ జగ్జీవన్ రామ్ గొప్ప రాజనీతిజ్ఞుడు, దార్శనిక నాయకుడు, సాంఘిక న్యాయ యోధుడిగా అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేశారని, కుల వివక్షకు వ్యతిరేకంగా చేసిన పోరాటం సమానత్వ భారత నిర్మాణానికి మార్గదర్శకమై రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మునిసిపల్ చైర్మెన్ మహమ్మద్ యూనుస్, కోహిర్ మునిసిపల్ చైర్మెన్ అశోక్, వైస్ చైర్మన్ శిరీష రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, నాయకులు, సంఘాల ప్రతినిధులు మరియు స్థానికులు పాల్గొన్నారు.



# 60 ఏళ్లు పైబడిన మహిళలకు ప్రత్యేక పొదుపు సంఘాలు – ఆర్థిక భద్రతకు తెలంగాణ ప్రభుత్వ కీలక నిర్ణయం

సందేశం టైమ్స్, తెలంగాణ, ఏప్రిల్ 6, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారతకు మరో ముందడుగుగా 60 ఏళ్లు పైబడిన మహిళల కోసం ప్రత్యేక పొదుపు సంఘాలను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సీతక్క ప్రకటించారు. ఇప్పటివరకు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా ముందుకు సాగుతున్న మహిళల మాదిరిగానే వృద్ధ మహిళలకు కూడా చిన్న మొత్తాల్లో పొదుపు చేసి తక్కువ వడ్డీతో రుణాలు పొందే అవకాశం కల్పించనున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ఆర్థికంగా బలోపేతం అవుతారని అధికారులు పేర్కొంటున్నారు. ఇదే సమయంలో 2026-27 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా రెండు లక్షల మందికి పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించగా పారదర్శకత కోసం డూప్లికేట్ మరియు అర్హత లేని లబ్ధిదారులను జాబితా నుంచి తొలగించే చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నిర్ణయంతో వృద్ధ మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపడి వారికి ఆర్థిక భద్రతతో పాటు సామాజిక గౌరవం పెరుగుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

# ఏడుపాయల వన దుర్గ భవాని మాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



సందేశం టైమ్స్, మెదక్ నియోజకవర్గం, ఏప్రిల్ 6, ప్రతినిధి: ప్రసిద్ధ ఏడుపాయల వన దుర్గ భవాని మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి అనంతరం మూసాపేట్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి మనమరాలి తొట్టెల కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, సురేష్ గౌడ్, సుభాష్, వెంకట్ రెడ్డి, మాణిక్ రెడ్డి, శంకరయ్య, శీను తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో హత్యా ప్రయత్నం



సందేశం టైమ్స్, పటాన్చెరు, ఏప్రిల్ 6, టౌన్ ప్రతినిధి: పటాన్చెరు డివిజన్ ఓఆర్ఆర్ వైన్స్ సమీపంలోని పాన్ షాపులో పనిచేస్తున్న వడ్డే సాయికుమార్ (20)పై సాయికిరణ్ గౌడ్ (30) మద్యం మత్తులో బీర్ బాటిల్‌తో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన చోటుచేసుకుంది. ఈ దాడిలో సాయికుమార్ తలకు తీవ్ర గాయమవడంతో అక్కడి వ్యక్తులు వెంటనే స్థానిక ధ్రువ హాస్పిటల్‌కు తరలించగా ప్రస్తుతం ఆయన ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. డాక్టర్ల సూచన మేరకు అతని పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిందితుడిని అరెస్ట్ చేసి కస్టడీలోకి తీసుకున్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి



సందేశం టైమ్స్, సంగారెడ్డి, ఏప్రిల్ 6, ప్రతినిధి: అందోల్ నియోజకవర్గ పరిధిలోని పెద్ద రెడ్డిపేట గ్రామంలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించగా గ్రామ సర్పంచ్ కుమ్మరి అనసూయ లింగయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన జగ్జీవన్ రామ్ మొరార్జీ దేశాయ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఉప ప్రధానమంత్రిగా సేవలందించారని తెలిపారు. 27వ ఏట 1935లో బీహార్ శాసనసభకు ఎమ్మెల్యేగా ఎన్నికై 1986 వరకు ఎమ్మెల్యే, ఎంపీ వంటి పదవుల్లో సుమారు 50 సంవత్సరాలు ప్రజాసేవ చేస్తూ రాజకీయంగా విశేష సేవలు అందించిన మహానుభావుడని కొనియాడారు. నెహ్రూ కేబినెట్లో అతి చిన్న వయసులో మంత్రి పదవి చేపట్టి తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంకితం చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొని జగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకున్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మండలం అధ్యక్షులు శేషారెడ్డి



సందేశం టైమ్స్, అల్లాదుర్గం, ఏప్రిల్ 6, ప్రతినిధి: అల్లాదుర్గం మండలంలోని రాంపూర్ గ్రామంలో బేగారి సుధాకర్ గారి ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ వేడుకల్లో అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి గౌరవనీయులు ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో పేదల కోసం చేపట్టిన "ఇందిరమ్మ ఇళ్లు" పథకంలో భాగంగా ప్రతి అర్హులైన పేదవానికి స్వంత నివాసం కల్పించే లక్ష్యం సాకారం అవుతోందని శేషారెడ్డి తెలిపారు.అందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా ప్రభుత్వ తరఫున ప్రతి కుటుంబానికి సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకోవడానికి ₹5 లక్షల ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ సాయిలు, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిలు, రగురం రెడ్డి, సంజీవ్ రెడ్డి, షరీఫ్, రాములు, శ్రీను, ప్రవీణ్ గౌడ్, ప్రకాశ్ మరియు అనేక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి



సందేశం టైమ్స్, సంగారెడ్డి, ఏప్రిల్ 6, ప్రతినిధి: అందోల్ నియోజకవర్గంలోని పెద్ద రెడ్డి పెట్ గ్రామంలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఘనంగా జరుపుకోబడింది. గ్రామ సర్పంచ్ కుమ్మరి అనసూయ లింగయ్య మాట్లాడుతూ, జగ్జీవన్ రామ్ గారు బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, మొరార్జీ దేశాయ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే ఉప ప్రధానమంత్రిగా కూడా సేవ చేసి ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసుకున్న మహానేత అని వివరించారు. 1935లో 27 ఏళ్ల వయసులోనే బీహార్‌లో శాసనసభ స్థానానికి ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన 1986 వరకు ఎమ్మెల్యే, ఎంపీ పదవులలో 50 సంవత్సరాలుగా కొనసాగుతూ రాజకీయ ప్రపంచంలో రికార్డు సృష్టించారు. నెహ్రూ క్యాబినెట్‌లో అతి చిన్న వయసులో మంత్రి పదవి పొందిన జగ్జీవన్ రామ్ గారి జీవితాంతం బడుగు బలహీన వర్గాల సేవలో గడిపినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# యువత క్రీడా మైదానాలను వదిలితే దేశం ప్రమాదంలో: సీఎం రేవంత్ రెడ్డి హెచ్చారం

సందేశం టైమ్స్, గచ్చీబౌలి, ఏప్రిల్ 6, ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు దేశంలోని యువత క్రీడా మైదానాలను ఎందుకు వదిలేశారో ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన అవసరం ఉందని సూచించారు. హైదరాబాద్ గచ్చీబౌలి స్టేడియంలో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన 74వ బోలానాథ్ ముల్లిక్ స్మారక ఆల్ ఇండియా పోలీస్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ 2026 ముగింపు కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశం నలుమూలల నుంచి వచ్చిన పోలీసు క్రీడాకారులకు ప్రసంగిస్తూ, "యువత నెమ్మదిగా క్రీడలకు దూరమవుతున్నారు. క్రీడా మైదానాలను వదిలిపెట్టి యువత తప్పుడు మార్గాల్లో వెళ్తున్నారు. దేశం కోసం ఏమైనా చేయడానికి మనందరం సిద్ధంగా ఉండాలి. యువత సరైన దశలో వెళ్లకపోతే భవిష్యత్తు ప్రమాదకరంగా మారుతుంది" అని హెచ్చరించారు.క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని, ఫుట్‌బాల్ చరిత్రలో హైదరాబాద్ ప్రత్యేక స్థానంలో ఉందని, 1950–60లలో నర్సరీ ఆఫ్ ఇండియన్ ఫుట్‌బాల్‌గా పేరు గడిచిందని తెలిపారు. 1956 ఒలింపిక్స్ ఫుట్‌బాల్ జట్టులో ఏడుగురు క్రీడాకారులు హైదరాబాద్‌కు చెందినవారనే గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించడానికి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసింది.సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాలు సమాజంలో కొత్త సవాళ్లుగా మారినప్పటికీ, పోలీసులు మైదానాల్లో చూపించిన ప్రతిభను వీటిలో కూడా చూపాలని సీఎం రేవంత్ రడ్డి నొక్కి చెప్పారు. ముఖ్యమంత్రి స్వయంగా మైదానంలో మ్యాచ్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ప్రతిభ కనబరిచిన టీమ్‌లకు ట్రోఫీలు, పురస్కారాలు అందజేశారు. మంత్రి వాకిటి శ్రీహరి, డీజీపీ శివధర్ రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ శివసేనా రెడ్డి, సీఐడీ డీజీ శిఖా గోయల్, ఇంటెలిజెన్స్ బ్యూరో స్పెషల్ డైరెక్టర్ స్వప్న తివారి, ఇతర ఉన్నతాధికారులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఐపీఎల్ 2026: లక్నో సూపర్ జెయింట్స్ 5 వికెట్ల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై విజయం




సందేశం టైమ్స్, హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రతినిధి: ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో ఓడింది. హైదరాబాద్ స్కోరు 156/9గా ముగియగా, లక్నో 160/5తో విజయాన్ని సాధించింది. మ్యాచ్‌లో ముఖ్యంగా లక్నో బ్యాటింగ్ సమయానికై, బౌలింగ్‌లో సమర్థవంతమైన ప్రదర్శన విజయం అందించిన ప్రధాన కారణమని విశ్లేషకులు పేర్కొన్నారు.

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో ఆరోగ్య వారోత్సవాలు ఈ నెల 6–11 వరకు

సందేశం టైమ్స్, హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రతినిధి: రాష్ట్రంలో ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించేందుకు ఈ నెల 6 నుండి 11 వరకు 'హెల్త్ వీక్' సందర్భంగా ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించనున్నారు. అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ప్రచారం నిర్వహిస్తారని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. అధికారులు, అధికారుల సమూహాలకు మంత్రి మార్గనిర్దేశం ఇచ్చారు, ప్రజలలో ఆరోగ్య పరిరక్షణకు అవగాహన పెంపొందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.



# సంగారెడ్డిలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా సమానత్వ సమాజానికి ఆయన ఆశయాలు మార్గదర్శకం

సందేశం టైమ్స్, సంగారెడ్డి, ఏప్రిల్ 6, ప్రతినిధి: సంగారెడ్డి జిల్లాలో భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించగా, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తదితరులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహానేతగా, సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తిగా కొనియాడారు. యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్య ద్వారా ఎదిగి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించగా, కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల ప్రతినిధులు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా


సందేశం టైమ్స్, నారాయణఖేడ్, ఏప్రిల్ 6, ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను డిప్యూటీ కలెక్టర్ ఉమా హారతి ఆదేశాల మేరకు డిప్యూటీ తహసీల్దార్ రాజు పటేల్, ఆర్డీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ఈశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ రాజు, తహసీల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ సుధాకర్ పండరి, పలువురు విద్యార్థులు, సిబ్బంది పాల్గొని బాబూ జగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకున్నారు.

# చౌటాకూర్‌లో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహణ



సందేశం టైమ్స్, చౌటకూరు, ఏప్రిల్ 6, ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా చౌటాకూర్ మండల కేంద్రంలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించగా గ్రామ సర్పంచ్ రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రామ గౌడ్, వార్డు సభ్యులు కృష్ణ, ఎలియా, లక్ష్మయ్య, చక్రపాణి, గోరే, డప్పు అశోక్, సంఘ సభ్యులు ప్రభాకర్, సుకుమార్, భూమయ్య, నవీన్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు మనోజ్ తదితరులు పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు.

# నూతన వధూవరులకు పెళ్లి కానుకగా నూతన వస్త్రాల పంపిణీ




సందేశం టైమ్స్, సింగవరం, ఏప్రిల్ 6, ప్రతినిధి: వాయిల సింగవరం గ్రామంలో జరిగిన వివాహ వేడుకల్లో గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు, సుజాత దంపతులు పాల్గొని నూతన వధూవరులకు పెళ్లి కానుకగా నూతన వస్త్రాలు అందజేశారు. కంటు వెంకన్న (మృతుడు), కనకమ్మ కుమారుడు తెలకపల్లి పుల్లయ్య మరియు రమాదేవి దంపతుల కుమార్తె వివాహ సందర్భంగా అబ్బాయికి ప్యాంట్, షర్ట్, కండువా, అమ్మాయికి చీర, జాకెట్‌తో పాటు పసుపు, కుంకుమ, గాజులు, ఆకువక్కలు అందజేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో బీద కుటుంబాల పెళ్లిళ్లకు నూతన వస్త్రాలు అందిస్తామని ఇచ్చిన హామీ మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బుర్ర నరేష్, కొల్లు సుబ్బారావు, దాములూరి మురళి, కంటు శ్రీకాంత్, కంటు శ్రీను, పులకాలని కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రేశం మున్సిపల్‌లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



సందేశం టైమ్స్, పటాన్చెరు, ఏప్రిల్ 6, ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలంలోని ఇంద్రేశం మున్సిపల్ ఆవరణలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఇంద్రేశం మున్సిపల్ చైర్మన్ కుషాంగుల ప్రమీల, ధరణి అంతిరెడ్డి, మన్నే లక్ష్మి మరియు వార్డ్ కౌన్సిలర్లు పాల్గొని జగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలలు అర్పించారు.

పత్రిక పేరు : సందేశం టైమ్స్ (Sandesham Times) – రిజిస్ట్రేషన్ నం :TGTEL/25/A0348, టైటిల్ కోడ్: Sandhesham Times, ప్రచురణ స్థలం: 3-82, వాయిల సింగారం గ్రామం, అనంతగిరి మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ – 508206, ప్రచురణకర్త / publisher : కాసే అమృత, మొబైల్: 9052045435, ఈ-మెయిల్: sandeshamtimes@gmail.com, వెబ్‌సైట్: www.sandeshamtimes.com, ముద్రణ స్థలం: సండే ప్రింటింగ్ ప్రెస్ (Sunday Printing Press), 3-4297, సరస్వతి కాంప్లెక్స్, SVN కాలనీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ – 522006.